సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చందుర్తి: జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

వేములవాడ: తెలంగాణచౌక్‌లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంజయ్.. రాజీనామా చేయాలి

- జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ మారడంపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు
- పలుచోట్ల దిష్టిబొమ్మలు దహనం
- పార్టీకి నమ్మకద్రోహం చేశాడని మండిపాటు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే దిష్టిబొమ్మలు దహనం చేశారు. సంజయ్‌కి వ్యతిరేకంగా నినదించారు. సంజయ్ పార్టీ మారడం సిగ్గు చేటని.. వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే సంజయ్ తెలంగాణ ద్రోహి .. అని మండిపడ్డారు.

– వేములవాడ/సిరిసిల్ల రూరల్/రుద్రంగి/ కోనరావుపేట/గంభీరావుపేట/చందుర్తి/ వేములవాడ రూరల్/ ఎల్లారెడ్డిపేట/ ముస్తాబాద్/ సిరిసిల్ల టౌన్, జూన్ 24

తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ సిరిసిల్ల సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, నేతలు పడిగెల రాజు, అవధూత మహేందర్, మాట్ల మధు, సిలువేరి చిరంజీవి, బండి జగన్, కందుకూరి రామాగౌడ్, గుండు ప్రేమ్‌కుమార్, డాక్టర్ నక్క రవి, వెంగల రమేశ్, కేపీ రామ్, కిష్టారెడ్డి, భానుమూర్తి, పర్కపల్లి తిరుపతి, అఫ్రోజ్, అమర్ రావు, రంగు ప్రసాద్, తదితరులు ఉన్నారు.

● గంభీరావుపేటలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకట స్వామిగౌడ్ ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను నాయకులు దహనం చేశారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, గంద్యాడపు రాజు, పెద్దవేని వెంకటియాదవ్, ఏనుగు కేశవరావు, రామాంజ గౌడ్, గడ్డి హరీశ్, వహీ ద్, చెవుల మల్లేశం, గోగు లింగంయాదవ్, ఎగదండి స్వామి, శ్రీనివాస్, దోసల రాజు, భూషణం, నర్సింగరావు, సుధాకర్‌రావు, మీను ఉన్నారు.

● కోనరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీకి ద్రోహం చేసిన సంజయ్‌కి దమ్ముంటే.. రాజీనామా చేసి గెలువాలన్నారు. ఇక్కడ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు శివతేజరావు, నాయకులు రత్నాకర్‌రెడ్డి, వంగపల్లి శ్రీనివాస్, దొంతర వేని శ్రీనివాస్, తిరుపతిగౌడ్ ఉన్నారు.

● వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి ఆధ్వర్యంలో సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రెండుసార్లు టికెట్ ఇచ్చి గెలిపించిన బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ సుమన్, తిరుపతి, పిట్టల వెంకటేశ్, లక్ష్మణ్, అంజి, శ్రీనివాస్, మహేశ్, అంజిరెడ్డి, అంజయ్య, శ్రీనివాస్, సంతోష్, రవి, మహేశ్, రవి, మధు ఉన్నారు.

● వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో జగిత్యాల సంజయ్ దిష్టిబొమ్మ బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ మారిన వాళ్లను రాళ్లతో కొట్టమని చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఏ రాళ్లతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలను కొట్టాలో సూచించాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్ కాంగ్రెస్‌లో చేరడాన్ని ఎక్కడికక్కడ ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా పార్టీ మారేందుకే ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి రామ్‌చందర్, నాయకులు వెంగల శ్రీకాంత్‌గౌడ్, అంజత్‌పాషా, పైడి శ్రీనివాస్, వాసాల శ్రీనివాస్, సందీప్, రాకేశ్, పర్వేజ్, ఉమర్, సంతోష్ ఉన్నారు.

● ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ వదిలి కాంగ్రెస్‌లో చేరడం నమ్మక ద్రోహమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి మండిపడ్డారు. ఇక్కడ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు ల్యాగల శ్రీనివాస్‌రెడ్డి, సింగారపు మధు, నాయకులు కొండ రమేశ్‌గౌడ్, పాశం దేవరెడ్డి, మజీద్, పందిళ్ల పరశురాములు, కొడిమోజు దేవేందర్, ఇల్లెందుల శ్రీనివాస్‌రెడ్డి, ఎండపల్లి క్రాంతి, నరేందర్, కిషన్, జీడి శ్రీనివాస్ ఉన్నారు.

● చందుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌక్ వద్ద బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మ దహనం చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే.. సంజయ్‌కుమార్ నమ్మక ద్రోహం చేశారని మండిపడ్డారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు ఎల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ మాజీ డైరెక్టర్ దప్పుల అశోక్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్, నాయకులు మరాటి మల్లిక్, దమ్మ ఆనంద్, మాదాసు ప్రసాద్, ఎండీ ఇస్మాయిల్, కొమ్ము రమేశ్, దారం బాల్‌రెడ్డి, గబ్బర్‌సింగ్, ఉగిలే సత్తయ్య, రవి, వెంకటేశం ఉన్నారు.

● రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో సోమవారం నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చిత్రపటాన్ని దహనం చేశారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు మంచె రాజేశం, కంటె రెడ్డి, చెప్యాల గణేశ్, కాదాసు లక్ష్మణ్, గొళ్లెం నర్సింగ్, గెంటె ప్రశాంత్, ఆకుల గంగాధర్, నరేశ్, కొండయ్య, తదితరులు ఉన్నారు.

● ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎత్తండి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇక్కడ నేతలు గూడూరు భరత్, చెవుల మల్లేశం, కొమ్ము బాలయ్య, నవాజ్, మెంగని మనోహర్, శీలం స్వామి, నవీన్ ఉన్నారు.

● జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు దహనం చేసి నిరసన తెలిపారు. పార్టీ మారుతున్న నాయకులు దమ్ముంటే.. పదవులకు రాజీనామా చేయలని డిమాండ్ చేశారు.

వేములవాడ రూరల్: ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు

ముస్తాబాద్: సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

గంభీరావుపేట: ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

కోనరావుపేట: మండల కేంద్రంలో ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రుద్రంగి: మండల కేంద్రంలో జగిత్యాల ఎమ్మెల్యే చిత్రపటాన్ని దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అదనపు కలెక్టర్ పూజారి గౌతమి బదిలీ

బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

కలెక్టరేట్, జూన్ 24: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి బదిలీ అయ్యారు. హైదరాబాద్ మూసీ నది అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆమెను నియమిస్తూ సీఎస్ శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ ట్రైనింగ్ పూర్తి చేసి గతేడాది డిసెంబర్‌లో అదనపు కలెక్టర్‌గా పూజారి గౌతమి ఇక్కడ మొదటిసారి బాధ్యతలు తీసుకున్నారు. దాదాపు ఆరు నెలలకు పైగా జిల్లాలో సేవలందించారు.

బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ



రుద్రంగి: అజయ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

రుద్రంగి, జూలై 24: మండల కేంద్రంలో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సోమవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన గండి అజయ్, సుకినికుంట చంద్రమోహన్, కొమురె నితిన్, తలారి పోచవ్వ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడిన బోయిని అభిషేక్, సలిగంటి మనోజ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుంటుంబ సభ్యులకు మొత్తం రూ.15వేలు అందించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, కంటె రెడ్డి, చెప్యాల గణేశ్, కాదాసు లక్ష్మణ్, మేకల రాజేందర్, తలారి నర్సయ్య, కాదాసు లక్ష్మణ్, గొళ్లెం నర్సింగ్, దుబ్బ రవి, గణేశ్, ఆకుల గంగాధర్, బోయిని చంద్రయ్య, బాబా, గెంటె ప్రశాంత్, పెద్దులు, గంగారెడ్డి, నరేశ్, కొండయ్య ఉన్నారు.

వేములవాడ రూరల్, జూన్ 24: ఎదురుగట్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు చంద్రగిరి అంజయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. అంజయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు గొస్కుల రవి, మాజీ ఉప సర్పంచ్ మహేశ్, పిట్టల వెంకటేశ్, శ్రీనివాస్, మహేశ్ ఉన్నారు.

ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

● జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

కోనరావుపేట, జూన్ 24: వానకాలం సీజన్ నేపథ్యంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బందితో పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి ఇంటా తిరుగుతూ ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలన్నారు. మురుగు కాలువలతోపాటు నీరు నిలిచిన చోట ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ బ్లీచింగ్ చల్లించాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ వ్యాధులు ప్రబలకుండా.. ప్రత్యేక ప్రణాళికతో ముందుకుసాగాన్నారు. ఇక్కడ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, ఎంపీడీవో శశికళ, వైద్యాధికారి సుమన్‌మోహన్‌రావు, సూపర్‌వైజర్ శ్రీదేవి, జీపీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

పోటెత్తిన భక్తజనం

వేములవాడ టౌన్, జూన్ 24: వేములవాడ రాజన్న ఆలయం సోమవారం భక్తులతో పోటెత్తింది. వేకువజాము నుంచే భక్తులు పవిత్ర ధర్మగుండంలో స్నానాలు ఆచరించి కోడెమొక్కు తీర్చుకున్నారు. ధర్మ దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు ₹18లక్షల ఆదాయం సమకూరగా, స్వామివారిని 25వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని అధికారులు వెల్లడించారు. ఈవో రామకృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షకులు ఏర్పాట్లు చేశారు.

ఒకరి అదృశ్యం

చందుర్తి, జోన్24: కొత్తపేటకు చెందిన పిట్టల శంకర్(50) సోమవారం ఉదయం నుంచి కనిపించడం లేదు. కుటుంబ సభ్యులు అతడి కోసం బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేశామని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

ఘనంగా అధ్యయనోత్సవాలు

వేములవాడ టౌన్, జూన్ 24: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో సోమవారం రెండోరోజు అధ్యయనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉప ప్రధాన అర్చకుడు ఈశ్వరగారి సురేశ్ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.

వేలంపాటకు ఆహ్వానం

ఇల్లంతకుంట, జూన్ 24: అనంతగిరి ముత్యాల పోచమ్మ ఆలయ ఆవరణలో లడ్డు, పులిహోర, కొబ్బరిముక్కలు పొగు చేసుకునే హక్కు కోసం నిర్వహించే వేలంపాటకు ఈ నెల 26న దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆలయ ఈవో వెంకటమారు తీరావు సోమవారం ఒక ప్రటనలో పేర్కొన్నారు. లడ్డు, పులిహోర వేలంలో పాల్గొనేవారు బ్యాంకులో ₹లక్ష, కొబ్బరి ముక్కలు పొగు చేసుకునే హక్కు కోఓసం ₹20 వేలు ఏదైనా బ్యాంకులో డిపాజిట్ చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 29 న వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

ఇల్లంతకుంట, జూన్ 24: విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ఇంప్రూవ్‌మెంట్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో కుమ్మరవేణి సాగర్ 463, కుమ్మరవేణి యశ్వంత్ 437, పయ్యావుల ఉదయశ్రీ 428మార్కులు సాధించగా, సోమవారం వారిని కళాశాలలో సన్మానించారు.

కోనరావుపేట, జూన్ 24: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థినులు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో మెరిశారు. ఫస్టియర్‌లో ఇంప్రూమెంట్ రాయగా, ఎంపీసీలో దాసరి జస్వనకు 465, బైపీసీలో బుర్రవేణి శ్రీజకు 436, వంకాయల సంజన 432మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ కంకణాల సాగర్ అభినందించారు.

నియామకం

గంభీరావుపేట, జూన్ 24: మండల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నేవూరి కమలాక్ రెడ్డి, కార్యదర్శిగా నర్సింహారాజు, కోశాధికారిగా నాగరాజుగౌడ్ ఎన్నిక కాగా, సోమవారం వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడ లయన్స్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, శంకర్, సంతోష్‌రెడ్డి, కిషన్, శ్రీనివాస్, ప్రశాంత్, స్వామిగౌడ్ ఉన్నారు.

ఏటీఎంలో చోరీకి యత్నం

ఎల్లారెడ్డిపేట, జూన్ 24: గొల్లపల్లిలోని యాక్సిస్ బ్యాంక్ ఏటీఎంలో ఓ దుండగుడు చోరీకి యత్నించి విఫలమైన ఘటన సోమవారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. తెల్లటి షర్ట్ ధరించి కళ్లద్దాలు పెట్టుకుని ఉన్న ఓ వ్యక్తి ఏటీఎంలో చోరీకి యత్నించగా క్షణాల్లో సదరు సమాచారం ముంబయ్‌లోని ప్రధాన కార్యాలయానికి సీసీ పుటేజీ ద్వారా చేరింది. వెంటనే అధికారులు స్థానికంగా ఉండే ఏటీఎం నిర్వాహకులను అప్రమత్తం చేసి అందుకు సంబంధించిన పుటేజీని పోలీసులకు పంపించారు. సమాచారం అందుకున్న పోలీసులు అర్ధరాత్రి 12గంటలకు గొల్లపల్లికి చేరుకోగా, చోరీకి యత్నించిన వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు సదరు సీసీ పుటేజీని సోమవారం విడుదల చేశారు. చోరీకి యత్నించిన వ్యక్తి ఆనవాళ్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

నేడు 'రైతు నేస్తం' సదస్సులు

కలెక్టరేట్, జూన్ 24: వానకాలం సీజన్‌లో పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులపై జిల్లాలోని రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సలహాలు, సూచనలు అందిస్తారని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట, వేములవాడ పరిధిలోని హన్మాజీపేట రైతు వేదికల్లో ఉదయం 10 నుంచి 11.10 గంటల దాకా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విత్తనాల ఎంపిక, సాగు పద్ధతులు, రైతుల అనుభవాలు, శాస్త్రవేత్తల సలహాలు అందిస్తారని వివరించారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

తెలంగాణ చౌక్, జూన్ 24: పాన్, కిరాణాషాపుల్లో ప్రభుత్వ నిషేధిత గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిరిసిల్ల టౌన్ సీఐ రఘుపతి హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని పలు పాన్, కిరాణా షాపుల్లో పోలీస్ జాగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తున్నదని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తే డయల్ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

● కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ● ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, అదనపు కలెక్టర్లు

కలెక్టరేట్, జూన్ 24: ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, భీమ్యానాయక్‌తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. కాగా, ప్రజావాణికి మొత్తం 202 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

మనుబోతు ఖననం

● పూర్తిగా కాలకపోవడంతో గ్రామస్తుల ఆగ్రహం

కోనరావుపేట, జూన్ 24: శివంగాళపల్లి గ్రామంలో ఇటీవల కుక్కల దాడిలో అటవీ జంతువు మనుబోతు మృతిచెందింది. దీంతో అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకుని మృతి చెందిన తీరును పరిశీలించి పశు వైద్యాధికారి సమక్షంలో పంచనామా నిర్వహించి ఖననం చేశారు. కానీ మనుబోతు పూర్తిగా కాలిపోకపోవడంతో అటుగా వెళ్లిన కుక్కలు కళేబరాన్ని ఈడ్చుకువెళ్లాయి. మనుబోతును సరిగా ఖననం చేయకుండా అధికారులు వెళ్లిపోవడంతో వారి తీరుపై గ్రామస్తులు మండిపడ్డారు. ఈ విషయమై ఎఫ్ఎస్‌వో బాపురాజును వివరణ కోరగా, మనుబోతు కళేబరం కాలుతున్న క్రమంలో వర్షం పడడంతో పూర్తిగా కాలిపోలేదన్నారు.

'స్పోర్ట్స్ స్కూల్'కు ఎంపిక

కోనరావుపేట, జూన్ 24: తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కోసం సోమవారం నిజామాబాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో సుమారు 50మంది విద్యార్థులు పాల్గొనగా, ప్రతిభ చూపిన వారిని జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. ఇక్కడ హెచ్ఎం షాబుద్దీన్, పీడీ అజయ్, పీఈటీలు, తదితరులు ఉన్నారు.

చేనేత జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి శుభాకాంక్షలు

సిరిసిల్ల రూరల్, జూన్ 24: చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన శైజలరామయ్యార్‌ను సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్ ఆధ్వర్యంలో సభ్యులు కలిశారు. ఈ మేరకు సోమవారం వారు హైదరాబాద్‌లోని ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ అధ్యక్షుడు అన్నల్‌దాస్ అనిల్, వేముల శ్రీనివాస్, అంకారపు కిరణ్, యెల్లె లక్ష్మీనారాయణ, కట్టెకోల శివశంకర్, సభ్యులు ఉన్నారు.

శైలజారామయ్యార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధ్యక్షుడు అనిల్, సభ్యులు

సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థినులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వేములవాడ, జూన్ 24: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల (1986-87లో ఎస్సెస్సీ బ్యాచ్) సమ్మేళనాన్ని సోమవారం ఎస్ఆర్ఆర్ గ్రాండ్ హోటల్‌లో నిర్వహించారు. 38 ఏళ్ల తర్వాత ఒక వేదిక మీద కలిసిన స్నేహితులు ఆప్యాయంగా పలుకరించుకొని ఆనందంగా గడిపారు. ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రాజిరెడ్డి, అన్నయ్య, హన్మాండ్లను ఘనంగా సన్మానించారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు పుట్టపాక రాజేశ్వరి, గీత, మంజుల తదితరులు ఉన్నారు.

నిరుద్యోగుల నిరసన

గంభీరావుపేట, జూన్ 24: ఉపాధ్యాయ పోస్టుల సంఖ్యను ప్రభుత్వం పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ విద్యాలయం వద్ద నిరుద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీమేరకు 25వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టినందున భారీగా పోస్టుల ఖాళీలు ఏర్పడ్డాయన్నారు. ఇక్కడ నిరుద్యోగులు రాజు, సునీల్, వెంకటేశ్, మధు, భరత్, రాజశేఖర్, లావణ్య, వర్షిణి తదితరులు ఉన్నారు.

మండల కేంద్రంలో కేజీ టూ పీజీ విద్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న నిరుద్యోగులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

చాన్స్ బిట్

★ బోయిన్‌పల్లి మండలంలోని ఇండ్లకు దగ్గరలో, 100 ఫీట్ల మేన్‌రోడ్‌కు 2వ బిట్ 29 గుంటల స్థలము మార్కెట్ రేటు కంటే తక్కువ ధరలో అమ్మబడును. సంప్ర: సెల్: 9908315760.
NTK-319932

CHANGE OF NAME

★ I, ARRAM SHEKAR, R/o. 3-6, Village Chekkapalle, Mandal Vemulawada, Dist. Rajanna Sircilla, TS. Henceforth shall be known as ERRAM SHEKAR.
NT-325921

★ I, CHETPELLI MADHU, S/o. Rajamallaiah, R/o. 6-14, Village Jayavaram, Mandal Vemulwada, Dist. Rajanna Sircilla. Henceforth shall be known as CHETTIPELLI MADHU.
NT-325921

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌క